క్లుప్తంగా

మాధవరావుకు ఘన నివాళి



ఖలీల్‌వాడి: నగరంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో సోమవారం సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు సంతాపసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయ చిత్రపటానికి బార్ ప్రతినిధులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మాధవరావు సేవలు మరువలేనివని బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్‌మోహన్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... సహచర న్యాయవాది, ఆత్మీయ మిత్రుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. బార్ ప్రతినిధులు రాజు, వసంత్ రావు, సురేశ్, దీపక్, కవితరెడ్డి, జగదీశ్వర్‌రావు, రాజారెడ్డి, భాస్కర్, పరుచూరి శ్రీధర్, రవీందర్, ఆశ నారాయణ ఉన్నారు. అంతకుముందు జిల్లా కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ఆధ్వర్యంలో సమావేశమై మాధవరావుకు సంతాపం ప్రకటించారు. అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్‌రావు, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జిలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష దప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయండి

నిజామాబాద్‌అర్బన్: ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి మూడో తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష దప్పుల గొంతు మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి వెంకటస్వామి అన్నారు. ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 10న నిజామాబాద్‌లో నిర్వహించే జిల్లా సమావేశంలో సంఘ సభ్యులు పాల్గొనాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు సరికెల పోశెట్టి, సీనియర్ నాయకులు గంగారం, మారుతి, గంగాధర్, మైలారం బాలు, భూమయ్య, యమున ,లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఎస్ఎఫ్ఐ (భారత విద్యార్థి ఫెడరేషన్) కార్యాలయంలో సోమవారం సంఘ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు దీపిక జెండా ఎగర వేశారు. జిల్లా కార్యదర్శి విగ్నేష్ మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ విద్యార్థులను ఐక్యం చేసి పోరాటాలను ముందుకు తీసుకెళుతుందన్నారు. నాయకులు చక్రీ, రాజు, ఆజాద్, వినీత్ పాల్గొన్నారు.

తెయూలో..

తెయూ(డిచ్ పల్లి): తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో సోమవారం ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వర్సిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు జంగిలి శివ జెండా ఎగురవేశారు. జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్, జిల్లా అధ్యక్షురాలు దీపిక, యూనివర్సిటీ నాయకులు పథ్వీ, సంతోష్, శివ, పవన్, కళ్యాణ్, సాగర్, కిరణ్, శ్రీహరి, చరణ్, విజయ్, మహేష్, వినీత్, చక్రి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన



ధర్పల్లి: మండలంలోని హొన్నాజీపేట్, కోటాల్‌పల్లి, నడిమితండాలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను తహసీల్దార్ మాలతి సోమవారం పరిశీలించారు. సర్వేలో తప్పిదాలు లేకుండా చూడాలని, సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఆమె సిబ్బందిని ఆదేశించారు. సర్వే గురించి సిబ్బందికి సూచనలను చేశారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి



నిజామాబాద్ సిటీ: వ్యాపారులు, ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించాలని డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలో సోమవారం మున్సిపల్ అధికారులు పన్ను వసూళ్ల కోసం స్పెషల్‌డ్రైవ్ చేపట్టారు. పలు దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో పన్నులు వసూలు చేశారు. సుమారు రూ.2లక్షల పన్నులు వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. బిల్ కలెక్టర్లు, రెవెన్యూ ఆఫీసర్, తదితరులు ఉన్నారు.

చెదలు పడుతున్న రెవెన్యూ ఫైళ్లు

- పాత మున్సిపల్ భవనంలో మెట్ల కింద పడేసిన సిబ్బంది

నిజామాబాద్ సిటి: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన ఫైళ్లు చెదలు పడుతున్నాయి. రెవెన్యూ విభాగానికి చెందిన రికార్డులు, ఫైల్స్‌ను సిబ్బంది సంచిల్లో వేశారు. వాటిని జాగ్రత్తగా భద్రపరచాల్సి ఉండగా, పాత మున్సిపల్ కార్పొరేషన్ భవనం మెట్ల కింద పడేశారు. కార్యాలయం కొత్త భవనంలోకి మారి దాదాపు రెండేళ్లు గడుస్తోంది. హడావుడిగా కార్యాలయాన్ని ఖాళీ చేశారు. ముఖ్యమైన ఫైళ్లను మాత్రం ఎక్కడ పడితే అక్కడ పడేశారు. మ్యుటేషన్, అనుమతికోసం దరఖాస్తు చేసుకున్న పత్రాలు, ఫైల్లు మాత్రం దొరకక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. తమ పనులు ఏమయ్యాయని వస్తున్న వారికి మాత్రం ఫైల్లు దొరకక రోజు తిప్పుతున్నారు. తీరా ఆరాతీస్తే అసలు ఫైల్లు, దరఖాస్తులు, రెవెన్యూ రికార్డులు దొరకడమే లేదు. కనపడకుండా పోయిన ఫైళ్లు కొన్ని మాత్రం పాత మున్సిపల్ భవనం మెట్ల కింద పడేశారు. వాటిని పట్టించుకున్నవారే లేరు. ఇప్పటికైనా బల్దియా అధికారులు స్పందించి ఆ రికార్డులను పరిశీలించి వాటిని జాగ్రత్త పరచాలని పలువురు కోరుతున్నారు.



పాత మున్సిపల్ భవనంలో పడేసిన రెవెన్యూ రికార్డులు

నా ఫైల్ లేదంటున్నారు..

నేను నా ఇంటికి సంబంధించి అనుమతుల కోసం రెండేళ్ల క్రితం దరఖాస్తు చేసుకున్నా. ఇప్పటికి ఎన్నోసార్లు ఆఫీసు చుట్టూ తిరిగా. అధికారుల నుంచి స్పందిన లేదు. ఎప్పుడు అడిగినా ఫైల్ మా వద్ద లేదు తెప్పిస్తా అంటారు. నా రికార్డు ఉందా లేదా. కొత్తగా దరఖాస్తు చేసుకోవాలా అర్థంకావడం లేదు.

–రాజశేఖర్, బోర్గాం (పి)

రెవెన్యూ రికార్డులు పరిశీలిస్తాం..

రెవెన్యూ రికార్డుల కోసం స్పెషల్‌గా స్టోర్ రూం కేటాయించాం. అన్నింటినీ జాగ్రత్తగా భద్రపరచమని సిబ్బందికి చెప్పాం. రెవెన్యూ రికార్డులు మిస్ అయినట్లు నా దృష్టికి రాలేదు. రికార్డులు భద్రంగా ఉన్నాయో లేదో త్వరలోనే పరిశీలిస్తా. రికార్డుల కోసం ప్రత్యేక అధికారిని నియమిస్తా.

–దిలీప్‌కుమార్, బల్దియా కమిషనర్

బీఆర్ఎస్ విధానాలనే కాంగ్రెస్ కొనసాగిస్తోంది

సుభాష్‌నగర్: రాష్ట్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి విమర్శించారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజల ఇబ్బందులు పరిష్కరించడానికే కాంగ్రెస్‌కు పట్టాం కట్టారని కవిత అంటున్నారని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏమీ చేయలేదని ఆమె ఒప్పుకున్నారని ఎద్దేవా చేశారు. 'పీపుల్ ఫ్రెండ్లీ పోలీసింగ్'పై కవిత మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని స్రవంతిరెడ్డి పేర్కొన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కార్పొరేషన్‌పై పూర్తి మెజార్టీతో కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. బీజేపీ కార్పొరేటర్లు ఆకుల హేమలత, బంటు వైష్ణవి, ఇప్పకాయల సుమిత్ర, బూర్గుల ఇందిరా, సుక్క మధు, వెల్డింగ్ నారాయణ, బట్టు రాఘవేందర్, సాయివర్ధన్, మెట్టు విజయ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు స్రవంతిరెడ్డి

మన్మోహన్ సింగ్ మరణాన్ని రాజకీయం చేయొద్దు

సుభాష్‌నగర్: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంపై రాజకీయం చేయొద్దని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో హితవుపలికారు. పదేళ్ల ప్రధానిగా సేవలు అందించిన మన్మోహన్‌సింగ్‌ను రబ్బరు స్టాంపుగా వాడుకుని సోనియా, రాహుల్ అవమానించారని, ఆయన తెచ్చిన ఆర్డినెన్స్‌ను చించేసిన ఘనత రాహుల్‌గాంధీకే దక్కుతుందని ఆరోపించారు. మన్మోహన్‌సింగ్ సేవలు గుర్తించిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిందని, ఢిల్లీలోనే స్మారక స్థూపం నిర్మించేందుకు కేంద్రం సిద్ధమైందని తెలిపారు. తెలంగాణ బిడ్డ, దేశానికి ప్రధానిగా సేవలందించిన పీవీ నర్సింహారావు చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలు నిర్వహించకుండా ఆయన భౌతికకాయాన్ని పార్టీ కార్యాలయంలో పెట్టనివ్వకుండా అవమానించిందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక అసెంబ్లీ పెట్టి సంతాప తీర్మానాన్ని పెట్టడంపై ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.



ధన్‌పాల్ సూర్యనారాయణ

మన్మోహన్‌సింగ్ సేవలు మరువలేనివి

సుభాష్‌నగర్: ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా మన్మోహన్‌సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉన్న సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రశంసనీయమని డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్‌డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో సోమవారం మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. వైస్ చైర్మన్ నల్ల చంద్రశేఖర్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ రాష్ట్ర అధ్యక్షుడు మార గంగారెడ్డి, డైరెక్టర్లు గోర్కంటి లింగన్న, శరత్, సాయన్న, శేఖర్ రెడ్డి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులపై సమీక్ష

నిజామాబాద్ సిటీ: నగరంలోని మున్సిపల్ కార్యాలయంలోగల కమిషనర్ చాంబర్‌లో సోమవారం కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులపై కమిషనర్ దిలీప్‌కుమార్ సమీక్ష నిర్వహించా రు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు రోడ్లమీద కూర గాయలు విక్రయించే వారిని మార్కెట్‌లోకి తరలించారని సూచించారు. పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

డిగ్రీ కళాశాలలో వైద్య శిబిరం

జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లి జ్యోతిభా పూలే మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జక్రాన్‌పల్లి: మండలంలోని పలు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ నేతలు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ నర్సారెడ్డి గంగారెడ్డి, వసంతరావు, లక్ష్మణ్, అక్బర్, శ్రీధర్, డిష్ రాజు, వెంకటేష్, నట్ట తిరుపతి, సాజిద్, సుధీర్, చింటూ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ల రికవరీ

నిజామాబాద్ రూరల్: రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గతంలో పలువురు ఫోన్లను పోగొట్టుకోగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు సోమవారం ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ఎస్‌హెచ్‌వో మహ్మద్ ఆరీఫ్, సిబ్బంది ఉన్నారు.

లోలం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

ఇందల్వాయి: లోలం ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. పాఠశాలలో వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. ఎంఈవో శ్రీదర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీజేలు, లౌడ్ స్పీకర్లు నిషేధం

మోపాల్: డిసెంబర్ 31న డీజేలు, లౌడ్ స్పీకర్లు, రోడ్డుపై కేక్ కటింగ్ చేయడం నిషేధమని ఎస్సై యాదగిరిగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం తాగి రోడ్లపైకి వస్తే వాహనాలు సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామన్నారు.

ఎస్సై నర్సయ్యకు ప్రతిభ పురస్కారం

ఖలీల్‌వాడీ: లోక్ ఆదాలత్‌లో కేసులను పరిష్కారం చేయడంలో ప్రతిభ చూపిన నగరంలోని మూడో టౌన్-2 ఎస్సై నర్సయ్యకు సోమవారం ప్రతిభ పురస్కారాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార ఛైర్‌పర్సన్ సునీతా కుంచాల అందజేశారు. పురస్కారం లభించడంపై ఎస్సై హర్షం వ్యక్తం చేశారు.

క్రైం కార్నర్

న్యూసెన్స్ కేసులో ఒకరికి ఒకరోజు జైలు..

ఖలీల్‌వాడి: నగరంలోని గాయత్రీనగర్‌కు చెందిన శ్రీపాద్ మద్యం తాగి చుట్టుపక్కల వారికిచ కుటుంబసభ్యులకు ఇబ్బందులు కలిగించేవిధంగా ప్రవర్తించేవాడు. దీంతో అతడిపై కేసు నమోదు చేసి, రెండవ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచినట్లు ఎస్సై శ్రీకాంత్ సోమవారం తెలిపారు. జడ్జి అతడికి ఒకరోజు జైలుశిక్ష విధించినట్లు తెలిపారు.

రిమాండ్‌కు తరలింపు

ఖలీల్‌వాడి: గౌతమ్‌నగర్‌కి చెందిన చందు, దుబ్బ ఏరియాకి చెందిన గంగా ప్రసాద్ వద్ద ఈనెల 21న రూ. 2వేలు, ఫోను లాక్కుని అతనిని గాయపరిచినట్లు ఎస్సై హరిబాబు సోమవారం తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి, 23న చందును అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించామన్నారు. చందు ఫోన్‌ను నగేష్‌కు అమ్మడంతో అతడిని పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

వృద్ధురాలు అదృశ్యం

ఖలీల్‌వాడి: నగరంలోని బ్యాంక్ కాలనీకి చెందిన ముత్యం ఉమారాణి(62) అనే వృద్ధురాలు అదృశ్యం అయినట్లు ఎస్సై శ్రీకాంత్ సోమవారం తెలిపారు. ఉమారాణి ఆదివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి, తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో ఆమె కుమారుడు ముత్యం జ్ఞానేశ్వర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎవరికైనా ఆచూకీ తెలిసినచో ఎస్సై 8712659840, టౌన్ సీఐ 8712659836కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

బైక్ చోరీ

మోపాల్: మండలంలోని కంజర్ గ్రామానికి చెందిన బున్నె రాజేశ్వర్ బైక్ చోరీకి గురైంది. ఈమేరకు బాధితుడు సోమవారం పోలీసులకు ఫిర్యాదుచేశాడు. మండలకేంద్రంలోని వైన్స్ వద్ద బైక్‌ను నిలపగా, ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వాహనాన్ని తీసుకెళ్తున్నట్లు సీసీ ఫుటేజీలో కన్పించాయి. ఈవిషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

సిరికొండ: మండల కేంద్రంలో గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు లబ్ధిదారులతో కలిసి ఆయన తహసీల్దార్ రవీందర్‌రావుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. 2005లో 160 మంది పేదలకు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను కేటాయించిందన్నారు. పేదలకు కేటాయించిన స్థలాల్లో వారికే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు దామోదర్, సాయారెడ్డి, రమేష్, ఆశిష్, నాగన్న, బొర్రన్న, జహీరాబీ, విజయ, అశోక్, వజ్రవ్వ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ పొలంబాట



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్‌లో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం పొలంబాట నిర్వహించారు. ఈసందర్భంగా ఏడీఈ బాలేష్‌కుమార్ మాట్లాడుతూ.. రైతులు పంటపొలాల వద్ద ఉన్న మోటార్లు, స్టాటర్లు, ఐఎస్ఐ నాణ్యతతో ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి విద్యుత్ వస్తువుకు ఎర్తింగ్ ఉండాలన్నారు. లో ఓల్టేజీ సమస్య లేకుండా విద్యుత్ మోటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. ఏదైన సమస్య ఉంటే వెంటనే సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. 1912 టోల్ ఫ్రీ ఫిర్యాదు చేసి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. పడకల్ ఏఈ భాస్కర్, లైన్‌ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం గ్రామంలో సోమవారం భారతీయ కిసాన్ సంఘ్ కమిటీ ఎన్నిక చేపట్టారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దీపక్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సుధాకర్, కోశాధికారిగా నవీన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రమణ, సలహాదారులుగా లక్ష్మణ్, రాజేశ్వర్, గంగారెడ్డి, అంజయ్యలు ఎన్నికయినట్లు జిల్లా అధ్యక్షుడు దేవుడిగారి సాయరెడ్డి పేర్కొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

నిజామాబాద్ సిటీ: నగరంలోని 10వ డివిజన్ నాగారంలోని కాలనీల్లో సమస్యలను పరిష్కరించాలని ఐద్వా నాయకులు కోరారు. ధర్నాచౌక్ వద్ద సోమవారం వారు మాట్లాడుతూ.. పలు కాలనీల్లో మురికినీరు నిలిచి దోమలు వ్యాపిస్తున్నాయన్నారు. అపరిశుభ్ర పరిసరాలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు స్పందించడం లేదున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. సుజాత, లత, రేఖ, సుగుణ, లక్ష్మి, కవిత, జ్యోతి, దేవిలున్నారు.

పరీక్ష ఫీజు గడువు పొడిగించండి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు పొడిగించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తెయూ రిజిస్ట్రార్ యాదగిరిని కలిసి వినతిపత్రం అందజేశారు. సాయికుమార్, అమృత్‌చారి, మోహన్, సమీర్, అక్షయ్, అశోక్ ఉన్నారు.

రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్

సుభాష్‌నగర్: రాష్ట్రంలో ఓవైపు సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుండగా,మరోవైపు తామున్నామని తెలిసేందుకు కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఇష్టానుసారంగా మాట్లాడుతూ ఉనికి కోసం పాకులాడుతున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆరోపించారు. జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేశ్ పటేల్ కులాచారితో కలిసి సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.రేవంత్‌రెడ్డి సీఎం అయినా.. బ్లాక్‌మెయిల్, రియల్ దందా నుంచి ఇంకా బయటికి రావడంలేదని విమర్శించారు. బెదిరింపులకు పాల్పడడం, ఆ తరువాత బేరసారాలకు దిగడం పరిపాటిగా మారిందని ఆరోపించారు. సీఎం సీటు కోసం సోనియా, కేంద్ర పార్టీలకు కప్పం కడుతున్నారన్నారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.30వేల కోట్లు అప్పు చేసిందని, అప్పుల కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆరోపించారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణంపై కాంగ్రెస్ రాజకీయం తగదని హితవు పలికారు. పీవీని అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌దన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బీసీలను పట్టించుకోని బీఆర్ఎస్, కవిత ఇప్పుడు కపట ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. అధికారం కోల్పోయిన తరువాత మహిళలు, బీసీల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మహిళ అయి ఉండి కవిత లిక్కర్‌కేసులో జైలుకెళ్లడం సిగ్గుచేటని, ఆమె ఏం చేశారని ఘనస్వాగతం పలికారని ప్రశ్నించారు.



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

త్వరలో మండల, జిల్లా కమిటీలు

బీజేపీ మండల, జిల్లా కమిటీలను త్వరలోనే నియమిస్తామని వెంకటేశ్వర్లు తెలిపారు. బూత్ కమిటీ ఎన్నిక ప్రక్రియ పూర్తి కావొచ్చిందని, జనవరి మొదటివారంలో మండల కమిటీ పూర్తి చేయాలన్నారు. ఆ తర్వాత జిల్లా అధ్యక్ష పదవికి రాష్ట్ర కమిటీ షెడ్యూల్ ఇస్తుందని తెలిపారు. సమావేశంలో నాయకులు న్యాలం రాజు, అడ్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



నూతన డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నిజామాబాద్ అర్బన్: నగరంలో సోమవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్-రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి మదన్మోహన్, ఈవీఎల్ నారాయణ, సిర్ప హనుమాండ్లు, జార్జి, బట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే డీఈవో కార్యాలయంలో స్టేట్ టీచర్స్ యూనియన్ డైరీని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు ధర్మేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ ఆధ్వర్యంలో..

ఎన్‌డీసీసీబీ కార్యాలయంలో..

సుభాష్‌నగర్: జిల్లాకేంద్రంలోని ఎన్‌డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ నల్ల చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, బ్యాంకు సీఈఓ నాగభూషణం, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సిరికొండ: మండల పరిషత్ కార్యాలయంలో పీఆర్టీయూ టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్లను ఎంపీడీవో కేఆర్ మనోహర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఎంఈవో రాములు, ఎంపీవో తారాచంద్, మోజీరాం, శ్రీనివాస్‌రావు, లక్ష్మారెడ్డి, లాల్‌సింగ్, సతీష్, నరహరి, జ్యోతి, మధుసూదన్, శంకర్ పాల్గొన్నారు.



డీసీసీబీ ఆధ్వర్యంలో..

ఆశ వర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలి

నిజామాబాద్ సిటీ: ఆశ వర్కర్లకు నెలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ కోరారు. ఈమేరకు చేపట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీ కోసం నేడు హైదరాబాద్‌లో ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో డీఎంహెచ్‌వోకు వినతిపత్రం సమర్పించారు. నాయకులు సుకన్య, రేణుక, బాలమణి, రమ, సంగీత, రేవతి, సాహెరా, రాధా, రేణుకలు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,300	వెండి(కిలో)	93,500
22 క్యారెట్స్	73,800		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	50	70
మెంతికూర	30	50	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మార్క్స్ (తెలుగు)-10.40,1.30 శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ -4.30 పుష్ప-2(తెలుగు)-7.00 బేబీజాన్(హిందీ)-10.40
స్క్రీన్-2	బేబీజాన్(హిందీ)-1.00 పుష్ప-2(తెలుగు)-4.00 యుఐ(తెలుగు)-7.40 మార్క్స్(తెలుగు)-10.20
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-11.00, 5.00,7.30 పుష్ప-2(తెలుగు)-1.20,10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-11.10,3.15 మార్క్స్(తెలుగు)-7.20 ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-10.30, 1.20,7.30 బరోజ్-3డీ -4.10 పుష్ప-2 (హిందీ)-10.20
స్క్రీన్-3	బేబీజాన్(హిందీ)-11.00,10.40 పుష్ప-2(హిందీ)-2.30,6.35
స్క్రీన్ -4	మార్క్స్(తెలుగు)-10.30,10.50 డ్రింకర్ సాయి(తెలుగు)-1.25 శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ -4.35 బేబీజాన్(హిందీ)-7.20
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15, 2.15 విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15
దేవి	ముఫాసా(2డీ తెలుగు)
నటరాజ్	మార్క్స్(తెలుగు)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

కొనసాగుతున్న సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె

నిజామాబాద్ అర్బన్: జిల్లాకేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె సోమవారం 24వ రోజు కొనసాగింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, ఉపేందర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. వీరి సమ్మెకు అఖిల భారత కార్మిక సంఘం నాయకులు భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు.అలాగే మాలమహానాడు జిల్లా కమిటీ తరఫున సంఘీభావం తెలిపారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి)లోగల శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో గురుస్వామి, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అరుణ్‌కుమార్ శర్మ నేతృత్వంలో సోమవారం అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ప్రముఖులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

